# జనవాహిణి

ప్రచురణ : తెలంగాణ | సంపుటి :8 , | సంచిక : 105 | శనివారం 24 ఫిబ్రవరి 2023 | పేజీలు : 8 | వెల : 3/-


**పోరాడితే-రాజు అమ్ముకుంటే-బానిస**



నేను నా దేశ ప్రజల చేతికి పదునైన కత్తి ఏదీ ఇవ్వలేదు.. నేను ఇచ్చింది ఓటు హక్కు మాత్రమే. అది కత్తి కంటే పదునైంది. దాని సాయంతోనే పోరాడి రాజవుతారో.. అమ్ముకుని బానిసలవుతారో.. తేల్చుకోవాల్సింది వారే.

– డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్

## మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు

నిలువెత్తు బంగారం సమర్పణ



## రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మోడీ



### యువతను మద్యానికి బానిసలంటారా ?

వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

కేసులో ఇదితురాలిగా

ఎమ్మెల్సీ కవిత

26న విచారణకు రావాలని


సిబిఐ నోటీసులు

ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది.



## మేడారం జాతరపై కేంద్రం వివక్ష





కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు.

కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి

అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే

ఉత్తర,దక్షణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు

మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి

అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు

27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు

మాది ప్రజాప్రభుత్వం..ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు

మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్

## మరో ఘోర రోడ్డు ప్రమాదం

ఓఆర్ఆర్‌పై రెయిలింగ్‌ను ఢీకొన్న కారు

యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత

వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెన్నాడినమృత్యువు

సిఎ రేవంత్, మాజీ సిఎంకెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి

మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓయువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది.కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమేశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీయలేదు. నీవెంటే నేను అంటూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు.





## కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదు

విజయసంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. కెసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర లో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు.



## పూర్తిగా బలహీనపడిన బీఆర్ఎస్

స్వల్ప వ్యవధిలో కాంగ్రెస్ పై ప్రజావ్యతిరేకత నెలకొందని బండి

బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడిందని వ్యాఖ్య

బీజేపీ గెలిచే స్థానాల్లో కరీంనగర్ టాప్

ప్రజాహిత యాత్రతో ప్రజల్లోకి వెళదాం

స్థానిక సంస్థల టిక్కెట్లకు ఎంపీ ఎన్నికల ఫలితాలే గీటురాయి

బీజేపీ నాయకుల సమావేశంలో బండి సంజయ్ స్పష్టీకరణ

చింతకుంట, రేకుర్తిలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సంజయ్

నిలువెత్తు బంగారాన్ని సమ్మక్క సారలమ్మకు సమర్పించిన బండి



## సామాన్యుడి సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

వ్యవసాయరంగంలో తిరుగులేని ఆధిక్యం

విమర్శలతో నిజాలు కప్పిపుచ్చలేరు: వేముల



# బొంకూర్ శివాలయంలో శివలింగ ప్రతిష్టాపన



**తాండూర్ ఫిబ్రవరి 23 జనవాహిని న్యూస్:-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ అనుబంధ గ్రామం బొంకూరు గ్రామంలో వెలసిన శివాలయంలో శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని గ్రామస్తులు ఒక ప్రకటనలో వెల్లడించారు. అనంతరం వేదమంత్రాల సాక్షిగా ఆలయం ముందు ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి శివ స్వాములతో పాటు బిస్వార్ బొంకూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన ప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. 400 సంవత్సరాల క్రితం ఇక్కడ ఈశ్వర దేవా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగినట్లు గ్రామ పెద్దలు తెలియజేస్తున్నారు. నేడు 5:30 గంటలకు మహాపడిపూజ తదుపరి పెద్దేముల్ వారిచే శివ శంబులింగేశ్వర భజన కార్యక్రమం ఉంటుందన్నారు , అనంతరం శివగంగ భజనమండలి స్వాములచేత భజన కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

# దరఖాస్తు చేసిన అందరికీ ఉపాధి హామీ పని కల్పిస్తాం

### - తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్

### - ఎంపీఓ రతన్ సింగ్



**తాండూర్ ఫిబ్రవరి 23 -** జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే 100 రోజుల పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ కూలి పని కల్పిస్తామని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీఓ రతన్ సింగ్ సూచించారు. శుక్రవారం రోజు తాండూర్ మండలం అంతారం గ్రామపంచాయతీ భవనంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో వ్యవసాయ పనులు లేని కూలీలందరికీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులు కల్పిస్తామని చెప్పారు. జాబ్ కార్డు కల్గిఉన్న కుటుంబంలో 18 సంవత్సరాలు పూర్తి అయిన వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఒక్కో కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి సకాలంలో కూలి డబ్బులు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు.ఈ సమావేశంలో ,ఎపివో నర్వోత్తమ్ రెడ్డి . ఎంపీటీసీ శాంతయ్య, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఆక్రమంగ మైల్వార్ లో రెచ్చి పోతున్న ఇసుక మాఫియాలి



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 23:**

బషీరాబాద్ మండలంలోని మైల్వార్ ,కోత్లాపూర్ రెండు గ్రామాల మధ్య నుండి ఇసుక మాఫియా రోజు రోజుకు రెచ్చి పోతుంది. ఇసుక బకాసురులు తమ ఇష్ట రాజ్యాంగ ఎలాంటి అనుమతులు లేకుండా తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి ఇసుకను కర్ణాటక కు తరలిస్తూ డబ్బులను మూటా కటుకుంటున్నారు.. రాజకీయ నాయకుల అండ దండ తో రాత్రికి రాత్రి వందల సంఖ్యలలో ట్రాక్టర్లలతో ట్రిప్పులు తరలిస్తున్నారు. ఏ ఒక్క ట్రాక్టర్ కు కూడా నెంబర్ ప్లేట్ లేకపోవటంతో అనుమానంతో గ్రామస్తులు పోలిసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న 7 ట్రాక్టర్లు,1 జెసిబిని పట్టుకొని స్టేషన్ కి తరలించారు. వాహానాల వివరాలు వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నామని ఏస్ ఐ రమేష్ తెలిపారు.

# వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం



### - అన్నదానం ప్రసాదంలో శివ స్వాములు

### - భారీగా తరలి వచ్చిన శివ స్వాములు, భక్తులు

**తాండూరు ఫిబ్రవరి 23 జనవాహిని న్యూస్ :- వికారాబాద్ జిల్లా**

తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో వెలసిన శ్రీమల్లికార్జుస్వామి జాతరఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదిదేవతలు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రోజు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం రమనీయంగా కొనసాగింది . ఈ కళ్యాణ మహోత్సవంలో పార్వతీదేవి తరపున తాండూరు జెడ్పిటిసి గౌడి మంజుల, వెంకటేశం దంపతులు , పరమేశ్వరుడి తరపున గౌడి సాయి దీపిక, రమేష్ దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు మడపతి రాజశేఖర్ స్వామి, కిషోర్ పంతులు, విజయ స్వామిల సమక్షంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ అంగరంగా వైభవంగా కొనసాగింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని శివ స్వాములు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేశారు. ఇట్టి ఉత్సవాలలో కార్య నిర్వాహక సభ్యులు నర్సిములు మేఘమాల,గౌడి వెంకటేశం,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, హన్మయ్య,యువ నాయకులు జి రాకేష్ గౌడ్, నరేష్, మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు వివేకానంద సంఘం,చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులకు ఆర్థిక చేయూత..!




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23. జనవాహిణి న్యూస్.**

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి బాధిత చిన్నారుల కు ఆర్థిక సహాయము పౌష్టిక ఆహారము,మందుల పంపిణీ బిస్కెట్లు కిట్లు తదితర ఆర్థిక చేయూత గత రెండు సంవత్సరాల నుండి రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణ ఆచార్య జీ అందిస్తూ ఉన్నారు. ఈరోజు అనగా ఫిబ్రవరి 23న ఏర్పాటుచేసిన కార్యక్రమ సదస్సులో పాల్గొన్న హెచ్ఐవి బాధ్యత చిన్నారులు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది వై ర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచార్యజీ హెచ్ఐవి బాధిత చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏమి తెలియని అభం శుభం తెలియని చిన్నారులు దురదృష్టవశాత్తు హెచ్ఐవి వ్యాధికి గురి అయినారని వారికి సకాలంలో మంచి పరికష్టమైన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో మందులను అందించినప్పుడు వారి జీవిత ప్రమాణ్యం పెంచిన వారం అవుతామని అందువలన తాను ఈ సహాయం చేయడానికి ముందుకు వచ్చానని దాదాపుగా రెండు సంవత్సరాల నుండి ప్రతినెల 25 వేల రూపాయల చొప్పున ఈ చిన్నారులకు పౌష్టిక ఆహారము, మందుల కిట్లు,బిస్కెట్లు సబ్బులు వంటివి అందించడానికి తాను ముందుకు వచ్చానని చెప్పారు. పరమేశ్వరుని కృప వలన సమాజంలో ఇలాంటి చేయూత కార్యక్రమాలలో మనం పాలుపంచుకున్నప్పుడు కొంత సంతృప్తి కలుగుతుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో తోచిన సహాయం చేయడానికి ముందుకు వచ్చి ఇలాంటి చిన్నారులను కాపాడటం సామాజిక బాధ్యత అని అన్నారు ఇలా సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్స్ సభ్యులు ఈ చిన్నారులకు సకాలంలో ఆహారం మందుల కిట్లు ఉపయోగించుకునేలాగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మానవసేవే మాధవ సేవ అది పెద్దలు అంటారు మనము కూడా ఇతరులకు సేవ చేసే స్థాయిలో ఉండటం భగవంతుడి అనుగ్రహం అని అందువలన ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అంతేకాక ఈ విద్యార్థులు చదువులో కూడా బాగా రాణించాలని,విద్యాబుద్ధులు చక్కగా నేర్చుకోవాలని చదువును నిర్లక్ష్యం చేయకూడదని స్వచ్ఛంద సంస్థ సభ్యులను కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు దస్తగిరి ఆచార్యజీ మాట్లాడుతూ హెచ్ఐవి బాధ్యత చిన్నారులకు మందుల కిట్లు,బిస్కెట్లు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన డాక్టర్ రామకృష్ణ ఆచార్య జీ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. రామకృష్ణ విద్యా సంస్థల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి మాతాజీ మాట్లాడుతూ అభం శుభం తెలియని హెచ్ఐవి బాదిత చిన్నారులకు ఇలా మందులు,సబ్బులు ఒంటికిట్లను పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు తమ కళాశాల చేపట్టినందుకు సంతోషంగా ఉంది అన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య ఆచార్యజి మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొద్ది రోజులు మాత్రమే చేసి నిలిపివేస్తారు కానీ రామకృష్ణ ఆచార్యజి రెండు సంవత్సరాల నుండి ప్రతినెల 25వేల రూపాయలు చొప్పున సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు ఇది గొప్ప అంశమని అభిప్రాయపడుతూ ప్రశంసలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కోఆర్డినేటర్ ప్రసాద్ వారి సిబ్బంది హెచ్ఐవి బాధిత చిన్నారులు పాల్గొన్నారు.

# టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మాటికి ఎన్ఎండి ఫరూక్ గారే,ఇందులో ఎటువంటి సందేహం కానీ మార్పు కానీ

### - మల్లెల రాజశేఖర్,టీడీపీ అధ్యక్షులు నంద్యాల జిల్లా.



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23. జనవాహిణి న్యూస్.**

స్థానిక టీడీపీ నంద్యాల జిల్లా కార్యాలయంలో ఈ నెల 26వ తేదీన జయహో బీసీ మహాసభ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ టీడీపీ పార్టీకి కొంతమంది వ్యక్తుల స్వంత ప్రయోజనాల ముఖ్యం కాదని,టీడీపీ పార్టీ నిస్వార్థంగా పని చేసే కార్యకర్తల పార్టీ అని అన్నారు. గతంలో ఇదే నంద్యాల ప్రజల కోసం 10వేల ఇళ్ళు కట్టడం జరిగిందని రోడ్ల విస్తరణ చేయడం జరిగిందని,వందల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని ఇది ఒక వ్యక్తి కోసమో లేక ఒక కుటుంబం కోసమో జరగలేదని కేవలం నంద్యాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ పార్టీ అభివృద్ధి చేసిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా నాయకుల సమక్షంలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ని గతంలోనే ప్రకటించారు, ఇందుకు నేను ఏవి సుబ్బారెడ్డి,తులసి రెడ్డి,నంద్యాల జిల్లా టీడీపీ నాయకులు సాక్ష్యమన్నారు. ఈ విషయాన్నే నారా లోకేష్ పలుమార్లు ధ్రువీకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎటువంటి అనుమానం కానీ ఎటువంటి మార్పు కానీ ఉండదని తెలిపారు. నంద్యాలలో కొంతమంది నాయకులు టికెట్ రాలేదని అసంతృప్తితో కార్యకర్తల్లో అయోమయం తేవాలని ప్రయత్నిస్తున్నారని వారు ఎన్ని సమావేశాలు పెట్టిన ఎన్ని వార్డు పర్యటనలు చేసిన వృధా అవుతాయన్నారు. త్వరలో వారు కూడ వచ్చి ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలోనే పని చేసి నంద్యాలలో టీడీపీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తారని తెలిపారు. అలా కాకుండా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. నంద్యాల టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ సారి ఎలాగైనా 20 ఏళ్ల శిల్పా కుటుంబ నియంత పాలనను అంతమొందించాలంటే అది కేవలం ఎన్ఎండి ఫరూక్ సమర్ధవంతమైన నాయకత్వంతోనే సాధ్యమవుతుందని పూర్తిగా సంసిద్ధం అయ్యి ఉన్నారన్నారు. అదే విధంగా 26వ తేదీన జరిగే జయహో బీసీ మహాసభ ఏర్పాట్ల పై నాయకులకు కార్యకర్తలను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,రాష్ట్ర బీసీ నాయకులు ఏవిఆర్ ప్రసాద్ మరియు నంద్యాల టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రామరాజ్యం కావాలంటున్నారు.... రాక్షస పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారు

## - నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23. జనవాహిణి న్యూస్.

రాష్ట్రప్రజలందరూ రామరాజ్యం కావాలని,రాక్షస పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. బీజేపీ ప్రజా పోరు యాత్రలో భాగంగా మండల పరిధిలోని గుంతనాల,మిట్నాల,పుసులూరు, పాండురంగా పురం,బాపూజీ నగర్,చాపి రేవుల,ఆటో నగర్,వేంకటేశ్వర పురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ రామ రాజ్యం కావాలని,రాక్షస పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోడిగుడ్ల పై స్టిక్కర్ లు అంటించుకున్న వ్యక్తి అని ఆరోపించారు. పక్షికి గూడు వుంటుంది,పిల్లవానికి అమ్మ వుంటుంది,రాజధాని లేని రాష్ట్రాన్ని చేసి పైపెచ్చు ఒక్క రాజధాని కట్టలేని జగన్ మూడు రాజధానులు కడతాదని చెప్పడం పిచ్చి తుగ్లక్ చేష్టలే అన్నారు. రాముడి విగ్రహ ప్రతిష్టకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇంటి పైనా జెండాలు పెట్టారని,రామరాజ్యం కావాలన్నదే ప్రజల అభిమతం అన్నారు. బీజేపీ ప్రభుత్వంలోనే ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు త్రాగునీరు,లైట్లు, రోడ్లు,కాల్వలు,ఉచిత గ్యాస్,పింఛన్లు,ఉచిత బియ్యం అందించారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో మట్టి,ఇసుక మాఫియా ఎదురించేవారిపై కేసులు పెట్టిన అరాచకాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. కులగొట్టడం తప్ప అభివృద్ధి కనిపించడం లేదన్నారు. శిల్పా కుటుంబం వారంలో ఒక్కరోజు వచ్చి హడావిడి చేసి ఫోటోలకు పోజులు తప్ప గ్రామాల్లో అభివృద్ధి చేయలేదన్నారు. డబ్బు అహంకారంతో అభ్యర్థులను కొనుగోలు చేసే స్థాయికి శిల్పా కుటుంబం ఎదిగిందని ఆరోపించారు. గ్రామాల్లో సర్పంచ్ లకు మనసువుంటే గ్రామ నిధులు వస్తున్నాయి లేదో చెప్పాలన్నారు. ప్రభుత్వం దోచుకోవడం తప్పా అభివృద్ధి కనుచూపు మేరలో కనిపించదని అన్నారు. ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇచ్చి మభ్యపెట్టడం అన్నారు. రాజధాని లేదు,మద్యపాన నిషేదం లేదు,జాబ్ క్యాలండర్ లేదు,యువతకు ఉద్యోగాలు లేవు,దేశ సౌభాగ్యం కోరుకునేది ఒక్క బీజేపీ ప్రభుత్వమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో 56 కార్పొరేషన్లు పేరుకే పెట్టారు కానీ ఒక్క కార్పొరేషన్ లో ఒక్క రూపాయి లేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే బీహార్ ను తలపిస్తోందని అన్నారు. బీజేపీ కి అధికారం రాష్ట్రంలో ఇస్తే రామరాజ్యం చూస్తారని అన్నారు. ఆటో నగర్ లో 20 ఏళ్లుగా శిల్పా కుటుంబానికి ఓట్లు వేసి గెలిపిస్తే కేవలం ఒక్క కాల్వ మాత్రమే అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద రావు,శివ నరసింహ గౌడ్,ఉపేంద్ర రెడ్డి,లక్ష్మి రెడ్డి,మండల కన్వీనర్ గురు బ్రహ్మ,నంద్యాల పట్టణ అధ్యక్షులు కసెట్టీ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు

## -గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి

పటాన్చెరు ఫిబ్రవరి 23 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

ఆధార్ సెంటర్ అందుబాటులో లేక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతిఒక్క అంశానికి ఆధార్ అనుసంధానం ఉండడంతో కొంతమంది సామాన్య ప్రజలు ప్రభుత్వ పథకాలకు అర్హులుగా లేకుండా మిగిలిపోవాల్సి వస్తోందని ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఈ విషయంపై వెంటనే జిల్లా పాలనాధికారి దృష్టి సారించాలని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాపరెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలో 13 గ్రామపంచాయతీలకు గాను ఒక ఆధార్ సెంటర్ను అప్పట్లో కేటాయించడం జరిగింది. ఆధార్ ప్రతి ప్రభుత్వ పథకానికి అనుసంధానం అవ్వడంతో అవకతవకలు ఉన్న ఆధార్క ర్డులో మార్పులు చేసుకోవడానికి కొత్తవారికి ఆధార్కార్డు పొందడానికి అవకాశం ఉండే విధంగా ఆధార్ సెంటర్ను మండల కేంద్రానికి జారీ చేయడం జరిగింది. కానీ సెంటర్ నిర్వాహకుడి వల్ల దాన్ని ఏర్పాటు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ విషయంపై పలుమార్లు మండల సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు మొరపెట్టుకున్న ఇక్కడి స్థానిక అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం పట్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రజల కోసం పనిచేయవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆధార్ సెంటర్ పై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఆధార్ సెంటర్ విషయమై జిల్లా పాలనాధికారికి నివేదిక అందించాం.... తహశీల్దార్ గంగాభవానిగుమ్మడిదల మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమే




మండల కేంద్రానికి మంజూరైనటువంటి ఆధార్ సెంటర్ నిర్వహణ జరగకపోవడం పట్ల తాము జిల్లా పాలనాధికారికి నివేదిక అందించాం. పైనుండి వచ్చేటటువంటి దిశా నిర్దేశాల అనుసారం తాము అనుసరించవలసి వస్తుందని ఈ విషయంపై జిల్లా పాలనాధికారిని మరల సంప్రదించి ఆధార్ సెంటర్ నిర్వహణ అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాం అని తాసిల్దారి తెలపడం జరిగింది.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం లో పాల్గొన్న-పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్




పటాన్చెరు ఫిబ్రవరి 23 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు కాంసెన్సీ లోని పలు దేవాలయాలను దర్శించుకున్న పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఈరోజు జిన్నారం మండలం నల్తూర్ గ్రామంలో శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రజలంతా దైవభక్తితో సుఖశాంతులతో వెలుగొందాలని ఆయన అన్నారు మరియు అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామం బి హెచ్ ఈ ఎల్ మెట్రో ఎన్ క్లేవ్ లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యువకులు కే ఎస్ జి యువసేన వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున విచ్చేసి జాతర ఉత్సవంలో వార్షికోత్సవంలో భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

## -పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 23 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కార్యాలయంలో ఈరోజు బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మతిన్ బేగ్ మరియు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె అతిక్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అదేవిధంగా అమీన్పూర్ మున్సిపాలిటీ న్యూ ఇక్రిసార్ట్ కాలనీలోని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ కుమార్ భారీ ఎత్తున వారి బృందంతో కలిసి పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేతుల మీదుగా కండువా కప్పుకొని పార్టీలో చేరటం జరిగింది.

# బైర్మల్ వీధి,చైనా బజార్ లో బీజేపీ ప్రచారం.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23. జనవాహిణి న్యూస్.

నంద్యాల నియోజక వర్గంలో బీజేపీ జోరు పెంచింది. రానున్న ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో బీజేపీ వుండాలని అధిష్టానం భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ లను ప్రకటించింది. రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో బీజేపీ నాయకులు వివిధ రూపాల్లో ప్రజల్లోకి వెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. నంద్యాల లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఎన్నికైనప్పటి నుంచి జోరు పెంచారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నంద్యాల లో పర్యటించడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రజా పోరు యాత్రను రెండు రోజులుగా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ చేపట్టిన పథకాలు వివరిస్తూ,రాష్ట్ర పరిస్థితులు వివరిస్తూ అభిరుచి మార్క్ ను సొంతం చేసుకుంటున్నారు. అధిష్టానం ఆశీస్సులు మెండుగా వుండడంతో అధికార పార్టీ నాయకుల అవినీతి,అరాచకాలను తూర్పురబట్టుతున్నారు. నంద్యాల అధికార పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు దీటైన సమాధానం ఇస్తూ నేనున్నాను అనే బరోసా కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పట్టణంలో వివేకానంద విగ్రహం నుంచి బైర్మల్ వీధి,చైనా బజార్ లో ప్రతి వ్యాపారస్తుల ను కలుస్తూ పార్టీ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం సాగించారు. మైనార్టీ మహిళలు ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.

# ఫిబ్రవరి 28న టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ నిర్వహణ

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23

మహబూబ్ నగర్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈసమావే శానికి ముఖ్య అతిథులు మరియు సమావేశం సమావేశానికి జాతీయ కమిటీ సభ్యులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు,%షయిట% సీనియర్ నేతలు హజరవుతున్నారు. కావునజిల్లా కార్యవర్గం,జిల్లా కమిటీ సభ్యులు, మహబూబ్ నగర్ డివిజన్ కమిటీ తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నాం.స్థలం :ు ప్రెస్ క్లబ్ (మెట్టు గడ్డ ) మహబూబ్ నగర్ ఇట్లుజిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నరసింహ,కార్యదర్శి ఎం. గోపాల్ %షయిట% మహబూబ్ నగర్. జిల్లా

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యకు ప్రజా నాయకుల ఘన నివాళి

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23




మహబూబ్నగర్ జిల్లామహమ్మదాబాద్ మండల కేంద్రంలోనిడాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం లో మృతి చెందారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని 2నిమిషాలు మౌనం పాటించిన మాజీ యంపిపి శాంతిరంగ్య, మాజీ వైస్ యంపిపి రాదా రెడ్డి, మాజీ యంపిటిసిలు అక్బర్, వేణు గౌడ్, మాజీ సర్పంచ్ గీతా పాండు, గోపాల్,రవి, అంజి, వెంకటయ్య, చెన్నయ్య, రవీందర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమంలో శాంతి రంగ్య గారు మాట్లాడుతూ లాస్య నందిత గారిని కంటోన్మెంట్ నియోజకవర్గప్రజలు ప్రజా సేవా చెయ్యాలని ఎన్నికల్లో గెలిపించారు కాని దేవుడు ఆ అవకాశం ఇవ్వకుండా తొందరగా చిన్న వయసులోనే తీసుకెళ్ళాడు ఇదిచాల బాదకరమైనది.

# నాటినుండి నేటి వరకు ఫిబ్రవరి 23 ప్రత్యేకతలు

**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23** పూర్వం కాలం నాటి నుండి స్వతంత్రం కోసం పోరాటం చేసిన సమరయోధులు, వీరవనితలు , జనన మరణాలు, కలిగిన ఫిబ్రవరి 23 కొన్ని ప్రత్యేకతలను గుర్తుకొస్తున్నాయి. పూర్వకాలం నాటి నుండి కథనం ప్రకారం బాబర్ జననం మ్నెఘుల్ చక్రవర్తి (1483), అన్నమయ్య మరణం తెలుగు వాగ్గేయకారుడు (1503), కుమార యాచమనాయుడు జననం జమీందార్ (1762), జాన్ కిట్స్ మరణం బ్రిటిష్ రచయిత (1821), జాన్ క్విన్సీ ఆడమ్స్ మరణం అమెరికా అధ్యక్షుడు (1848), కార్ల ఫెడరిక్ గాస్ మరణం జర్మనీ గణిత మేధావి (1855), గాడ్గే మహరాజ్ జననం సంఘసంస్కర్త (1876), పిసి సర్కార్ జననం (భారతీయ మెజీషియన్ (1913), నూజిళ్ల లక్ష్మీనరసింహం జననం వేద పండితుడు (1931), బాబా హరదేవ్ సింగ్ జననం ఆధ్యాత్మికత (1954), కింజారపు ఎర్రన్నాయుడు జననం రాజకీయరంగం (1957), శ్రీ శ్రీనివాసన్ జననం అమెరికన్ న్యాయవేత్త (1967), భాగ్యశ్రీ జననం బాలీవుడ్ సినీనటి (1969), శ్రీనివాసరెడ్డి జననం తెలుగు సినీహాస్యనటుడు (1973), సబ్యసాచి ముఖర్జీ జననం ఫ్యాషన్ డిజైనర్ (1974), అకుల్ బాలాజీ జననం (తెలుగు సినీనటుడు (1979), కరణ్ సింగ్ గ్రోవర్ జననం హిందీ టీ.వి,సినీనటుడు (1982), తవనం చెంచయ్య మరణం కమ్యూనిస్ట్ భావకుడు (2014), నాటి కాలం నుండి నేటి వరకు కొన్ని సంఘటనలు లిఖితపూర్వకంగా వ్రాయబడ్డాయి.

## వనజాతర, జన జాతర వీణ వంక మినీ మేడారానికి పోటెత్తిన భక్తజనం... కుంభమేళను తలపించిన జాతర ప్రాంగణం..

**పోతిరెడ్డిపల్లి, చల్లూరు, కోర్కల్, గంగారం ప్రాంగణాలలో భక్తుల రద్దీ..**

**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో సమ్మక్క- సారలమ్మల జాతర నిర్వహణ, వీణవంక, చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి, గంగారం గ్రామాలలో శుక్రవారం 26 గ్రామాలలో భక్తుల సందడి నెలకొంది. రెండేళ్లకు ఒకసారి వచ్చే వనదేవతల జాతరలో ఎత్తు బంగారాలు, కోడి పిల్లలను, గొర్రె పిల్లలను, మేక పిల్లలను, తలనీలాలను సమర్పిస్తూ, ఆనందంగా దగ్గరలో జరిగే జాతర ఉత్సవాలలో పాల్గొని టెంకాయలు కొడుతూ , హుండీలో డబ్బులు సమర్పిస్తూ, పూజ పూజలు అనుగ్రహం పొందుతూ, అడవిదేవతల ఆశీర్వాదం పొందారు. గ్రామ గ్రామాన సమ్మక్క- సారలమ్మ పండుగ వాతావరణం నెలకొంది. వీణ వంక మండల కేంద్రంలో పాడి రామకృష్ణారెడ్డి, పాడి రాజిరెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి, చల్లూరు గ్రామంలో గడ్డం కుమారస్వామి, కోర్కల్ గ్రామంలో కర్ర వినయ్ రెడ్డి, కర్ర హరిన్ రెడ్డి, అదే గ్రామంలో మరో చోట జాతర నిర్వహణ మర్రి స్వామి ఆధ్వర్యంలో, పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి వేణుగోపాల్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతర జరుగుతుంది. మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరగగా, భక్తుల రాకతో ఆలయ ప్రాంగణంలో కిరిసిపోయింది. బస్టాండ్ నుండి ఆలయ ప్రాంగణం వరకు భక్తుల రద్దీతో వాహనాలు స్తంభించిపోయాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన వాహనాల రద్దీ, సాయంత్రం ఏడు గంటల వరకు జన ప్రవాహంతో కుంభమేళను తలపించింది. అశేష భక్త జనానికి కావాల్సిన ఏర్పాట్లు సమకూర్చు, జాతర చైర్మన్ పాడి ఉదయ్ రెడ్డి, దేవదయ శాఖ అధికారులతో నిత్యం పర్యవేక్షిస్తూ, పోలీసు అధికారుల సహాయ సహకారాలతో , భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాలంటీర్ల సేవలను, పోలీస్ సిబ్బంది సేవలను, వైద్య సిబ్బంది సేవలను, భక్తుల సేవలను వినియోగించుకున్నారు.

## లాస్య నందిత మృతి బాధాకరం. అఫ్జల్ ఖాన్..



**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం పట్ల కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఎంత గానో కలవర పాటు కు గురైనట్లు తెలిపారు. అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు. లాస్య నందిత తండ్రి సాయన్న మృతి ని మరవక ముందే ఈ సంఘటన జరగటం దురదృష్టకరమని అన్నారు. గతంలో ఎమ్మెల్యే కాక ముందే లాస్య నందిత ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు, ఆమె ఎంతో సౌమ్య శీలి అని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు , కుటుంబ సభ్యులకు ధైర్యం కలుగజేయాలని దేవున్ని వేడుకుంటున్నట్లు అఫ్జల్ ఖాన్ తెలిపారు.

## (భారత రాష్ట్ర సమితి) పార్టీ యువ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం..

**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23**



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి రాజకీయ నేతలు , ప్రజలు సంతాపం ప్రకటించారు హైదరాబాద్: బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ప్రముఖ నాయకులు, జనసంద్రం ఆమె మరణానికి సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపాయి.

# గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రజా పోరుయాత్ర..!






## బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ.సుబ్బారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ తమ బలం పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈరోజు రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో రామతీర్థం వీరవోలు చెరువుపల్లి గ్రామాల్లో పర్యటించిన భారతీయ జనతా పార్టీకి ప్రజా పోరులో విశేష స్పందన లభించిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసే పాలనను ఎండ గడుతూ,కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు రాష్ట్ర ప్రజలకు ఏ మేరకు అందుతున్నాయి. వాటి గురించి తెలిపేందుకు బీజేపీ బస్సుయాత్ర చేపట్టింది. 2024 ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ పార్టీ ఎన్నికల లక్ష్యంగా ప్రజా పోరు రథ యాత్ర ప్రారంభించింది. ప్రస్తుతం అధికార పార్టీ యొక్క వైఫల్యాలను చెప్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందో వివరించడమే తన లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రం అంతా తిరిగేందుకు రథాలను స్పెషల్ గా డిజైన్ చేయించుకున్నారు. 2024లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఈ ప్రజాపోరు యాత్రకు శ్రీకారం చుట్టారు.

# వీణవంక సమ్మక్క- సారలమ్మ లను దర్శించుకున్న బిసి, రవాణా శాఖ మంత్రి...






## - నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజాపాలన వచ్చింది ... - ప్రతిపక్షాలపై భగ్గుమన్న మంత్రి పొన్నం ప్రభాకర్...

**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క- సారలమ్మ ల ను, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విచ్చేయగా,కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మహిళా నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలతో సత్కరించి, పూలమాలలు వేస్తూ, శాలువతో ఘనంగా సత్కరిస్తూ, స్వాగతం పలుకగా, ఆలయ ప్రాంగణంలో జాతర ధర్మకర్త,యుఫ్ టీవీ సీఈవో ఉదయ్ రెడ్డి, పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి లు రాష్ట్ర మంత్రిని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమ్మక్క- సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... వీణవంక సమ్మక్క- సారలమ్మలను వనదేవతల ఆశీర్వాదంతో వర్షాలు బాగా కురవాలని, రైతన్నలు సంతోషంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దని, ఆ దేవతల ఆశీర్వాదాన్ని తో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వన దేవతల ను ప్రార్థించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పోకడకు వ్యతిరేకంగా ప్రజా పాలన వచ్చిందని, ప్రతిపక్షాలు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ఏం సాధించిందో చెప్పాలని, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని కూల్చే చేస్తామంటూ, పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని, కొందరు వ్యక్తులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ప్రతిపక్షాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు. ఈ దర్శన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, మండల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, పూదరి రేణుక గౌడ్,పుల్లారెడ్డి, సమ్మిరెడ్డి, వీరేశం, నల్ల కొండల్ రెడ్డి,రఘుపాల్ రెడ్డి, కోమ్మిడి రాకేష్ రెడ్డి, మ్యాక వీరయ్య, నల్ల కొండల్ రెడ్డి, మాదాసు సునీల్,సతీష్ కుమార్ యాదవ్, జడల శ్రీకాంత్, గొట్టే రాజయ్య, రజాక్, అనిల్ రెడ్డి, బొంగోని వీరస్వామి, మద్దుల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ యువ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా సమ్మక్క- సారలమ్మను దర్శించుకున్న ధర్మకర్త, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి





**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 23** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగగా, జాతర ధర్మకర్తలు పాడి రామ క్రిష్ణారెడ్డి సతీమణి సుకన్య దేవి,యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి సతీమణి పాడి శిరీష రెడ్డి, వారి మాతృమూర్తి పాడి లీలావతి తో పాటు,కుటుంబ సమేతంగా, సమ్మక్క- సారలమ్మలకు ఎత్తు బంగారాన్ని సమర్పిస్తూ, గిరిజన కోయ పూజారులతో ప్రత్యేక పూజలు చేస్తూ, అమ్మవార్లకు టెంకాయలు కొడుతూ, ముడుపులు కడుతూ, వనదేవతల మొక్కులు చెల్లించుకుని, బయటి ద్వారం వద్ద కోరిన కోరికలు తీర్చే మొక్కు అయినా ఎదురుగా కోళ్లను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... సకల అష్ట ఐశ్వర్యాలు ఇచ్చే సమ్మక్క- సారలమ్మల ఆశీర్వాదంతో మా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గత 60 ఏళ్లుగా వీణవంకలో జాతర నిర్వహణ జరుగుతుందని, వీణవంక గ్రామంలోని ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులతో, రైతన్నలు సుభిక్షంగా , అష్టైశ్వర్యాలతో తులతూగాలని, అమ్మవార్ల ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలందరూ ఆనంద ఉత్సాహాలతో , సిరి సంపదలతో తులతూగాలని వనదేవతలు ప్రార్థించామన్నారు. వీణవంకలో మా తాత పాడి సుధాకర్ రెడ్డి హయాం నుండి ప్రారంభమైందని,ఈ సంవత్సరం పాడి రామకృష్ణారెడ్డి, పాడి రాజిరెడ్డి, పాడి ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర నిర్వహణ జరుగుతుందని, గత 60 ఏళ్లుగా జరుగుతున్న జాతర నిర్వహణకు మా కుటుంబానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని, అలాగే మీ అందరికీ ఎల్లప్పుడూ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదం తోడుగా ఉంటుందన్నారు. ఈ దర్శన కార్యక్రమంలో యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి వెంట, వేద బ్రాహ్మణులు గూడ జగదీశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య,అమృత ప్రభాకర్, సమ్మిండ్ల బాబురావు, సమ్మిండ్ల చిట్టి, జోజుల ప్రహ్లాద రావు, గంగాడి రాజిరెడ్డి, మాదాసు సునీల్, నారాయణ, శ్రీధర్, మల్లయ్య,లోకేష్, వంశీ,రాజు,అఖిల్,శ్రీకాంత్, కుమారస్వామి, రాజశేఖర్, కుమారస్వామి, ఎల్లయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

